నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం
11 మార్చి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## చెత్తను సేకరించే వృత్తి నుంచి ఎస్టీలు వ్యాపారంలోకి రావాలి

**జీవనోపాధిని మెరుగుపరచుకోవాలి : పల్నాడు కలెక్టర్ అరుణ్**



**నరసరావుపేట, మేజర్ న్యూస్**

చెత్తను సేకరించే వృత్తి నుంచి వ్యాపార రంగంలోకి ఎస్టీ యానాదులు మార్పు చెందాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పికర్స్ కి జీవనోపాదులు మెరుగుపరుచుకునేందుకు వారికి నాలుగు చక్రాలు, మూడు చక్రాల బల్ల బండ్లను **మిగతా 3వ పేజీలో**

## తోట చంద్రయ్య హత్యకేసు సిఐడికి అప్పగింత

**సంచలన నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం**





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామమలో 2022 జనవరి 13 న తెలుగుదేశం పార్టీ బీసీ నేత తోట చంద్రయ్యను దారుణంగా హతమార్చారు వైసిపి గుండాలు. గొంతు మీద కత్తి పెట్టి ప్రత్యర్థి పార్టీ నాయకునికి జై కొట్టమంటే చచ్చినా అతనికి జై కొట్టను అని జై తెలుగుదేశం జై చంద్రబాబు అని ప్రాణాలు తృణప్రాయంగా వదిలారు తోట చంద్రయ్య. అప్పటి ప్రతిపక్ష నేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తోట చంద్రయ్య పాడే మోసారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తోట చంద్రయ్య హత్యకేసును సీఐడీకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చంద్రయ్య హత్య కేసు దస్త్రాన్ని వెంటనే పంపాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కేసును రీ ఓపెన్ చేయాలని తొలుత ప్రభుత్వం నిర్ణయించింది.



### బీఈడీ ప్రశ్నాపత్రం
# లీకేజీ నిందితుల అరెస్ట్


- కేసులో ప్రిన్సిపల్ సహా 10 మంది నిందితుల అరెస్టు
- రెండు రోజుల్లో కేసును చేదించిన పోలీసులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గుంటూరు నార్త్ డిఎస్పి మురళీకృష్ణ పర్యవేక్షణలో కేవలం రెండు రోజుల్లోనే బీఈడీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో నిందితులను అరెస్టు చేశారు. పెదకాకాని సీఐ. నారాయణస్వామి పోలీస్ సిబ్బంది. ఈ వ్యవహారంలో చేకచకంగా వ్యవహరించారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ బీఈడీ ప్రశ్న పత్రం లీకేజీ కేసుకు సంబంధించిన వివరాలను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఎస్పి మాట్లాడుతూ.. ఈనెల 7వ తేదీన మధ్యాహ్నం జరగవలసిన పర్స్పెక్టివ్ ఇన్ చైల్డ్ డెవలప్మెంట్ అనే బీఈడీ కోర్స్ కోర్సు ప్రశ్నాపత్రం సామాజిక మాధ్యమాల్లో సర్కులేట్ అవుతున్నదన్న సమాచారం అందింది. వెంటనే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని పీజీ ప్రొఫెషనల్ కోర్సుల ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ మన్నవ. సుబ్బారావు పెదకాకాని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై పెదకాకాని సీఐ టి పి నారాయణస్వామి దర్యాప్తు ప్రారంభించారు.

ఈ దర్యాప్తులో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నలుగురు నిందితులు బీఈడీ కోచింగ్ సెంటర్స్ ను పెట్టుకుని, విద్యార్థులను బీఈడీ పరీక్షలను రాయిస్తూ, వారికి ఎక్కువ మార్కులు వచ్చేలాగా చేయడం, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచి తద్వారా ఎక్కువ **మిగతా 3వ పేజీలో**





# వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయొద్దు

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దేశంలో వ్యవసాయాన్ని పరిరక్షించాలని, పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, రూ.మూడు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాథేశ్వరరావు కోరారు. అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపుమేరకు గుంటూరులోని రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం వద్ద వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రైతు సంఘం సీనియర్ నాయకులు వై. కేశవరావు అధ్యక్షత వహించారు. సభలో శోభనాద్రిశ్వరరావు మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ మండలి తీసుకున్న నిర్ణయం మేరకు దేశంలోని అన్ని రాష్ట్ర కేంద్రాల్లో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2014 ఎన్నికలకు ముందు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత కొద్ది కాలానికి ఈ సిఫార్సులు అమలు చేయడం సాధ్యం కాదని మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది అన్నారు. దేశ సంపదలో అధిక భాగం వ్యవసాయ ఉత్పత్తుల ద్వారానే వస్తుందని గ్రహించిన కార్పొరేట్ సంస్థల వారు చేసిన సూచనల మేరకు కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఈ చట్టాలు కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఏడాదిన్నర **మిగతా 3వ పేజీలో**



- పంటలకి కనీస మద్దతు ధర చట్టం చేయాలి
- రైతు రుణ విమోచన చట్టం అమలు చేయండి
- అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాథేశ్వరరావు

## ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుండి పడి ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం..

### పాల్వాయి గేటువద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఘటన




**మాచర్ల మేజర్ న్యూస్ :** పాల్వాయి గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుండి ద్విచక్రవాహన దారులు కింది పడి మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా... మరొకరు తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నాడు. వివరాలిలా ఉన్నాయి. రెంట చింతల మండలం గోలి గ్రామానికి చెందిన మాచవరపు నాగేశ్వరరావు(43),బలగాని ఆంజనేయులు అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వానంపై దుర్గి మండలంలోని ముటుకూరు తిరునాళకు వెళ్లి సోమవారం తెల్లవారుజామున తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో చీకట్లో రోడ్డు అర్థం కాక బ్రిడ్జి ప్రక్కనుండి పోకుండా నేరుగా బ్రిడ్జి పైకి వెళ్ళారు.దీంతో రైల్వే గేటు వద్ద నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో పైనుండి ద్విచక్రవాహంతో సహా ఇద్దరూ కింద పడ్డారు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న 108 సిబ్బంది వారిని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మాచర్ల నుండి నరసరావుపేటకు తీసుకువెళ్తుండగా తీవ్రంగా గాయపడిన మాచవరపు నాగేశ్వరరావు మార్గమధ్యంలో మృతి చెందాడు. ఆంజనేయులు పరిస్థితి కూడా విషమంగా ఉంది. ఇదిలా ఉండగా నరసరావుపేట నుండి అక్కడి పోలీసులు రెంటచింతల పోలీసులకు సోమవారం ఉదయమే వాట్సాప్ ద్వారా సమాచారం అందినప్పటికీ రాత్రి 8:30 గంటల వరకు కూడా మృతుని కుటుంబ సభ్యుల వద్ద నుండి ఫిర్యాదు తీసుకోలేదు.

## ఘనంగా వివా ఐబి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** వివా ది స్కూల్ నందు అంతర్జాతీయ స్థాయి ఐబి (ఇంటర్నేషనల్ బాకలారియేట్) విద్యావిధానంలో ప్రీ ప్రైమరి విద్యను ముగించుకుని ప్రైమరి విద్యకు, ప్రైమరి విద్యను ముగించుకొని మిడిల్ స్కూల్కు ప్రవేశం పొందుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేడ్ 1, గ్రేడ్ 6 తరగతులకు ప్రవేశించనున్న విద్యార్థులను అభినందిస్తూ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. క్లిష్ట పరిస్థితులలో దృఢమైన సంకల్పం గల వ్యక్తులు సమస్యను అధిగమించి ముందుకు సాగుతారన్న స్ఫూర్తి వంతమైన నేపథ్యంతో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, చదువులో గొప్పగా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని అన్నారు. విద్యాప్రమాణాలు, క్రమశిక్షణతో వివా అందించు విద్య వారిని ఇష్టపడి చదువుకునే మార్గంగా నిలుస్తుందని తెలిపారు. చదువుతో పాటు ఇతర అంశాలకూ ప్రాధాన్యతనిస్తూ, ఒత్తిడిలేని అత్యుత్తమ విద్యను వివా అందిస్తుందని అన్నారు. పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించి, విషయ పరిజ్ఞానం, ఇండిపెండెంట్ థింకింగ్, సెల్ఫ్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలను ఐబి విద్యావిధానం అలవరుస్తుందని వివరించారు. వేడుకలో భాగంగా చిన్నారుల ప్రదర్శించిన సాంస్కృతిక, శాస్త్రీయ, అధునిక నృత్యాలు, గీతాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమములో వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్. రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, ఐబి ప్రోగ్రాం సంధానర్త కె.మాధవి, జూనియర్ క్యాంపస్ హెడ్ మామిళ్లపల్లి వేదవాణి, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి స్వాధీనం

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణంలో పెద్ద మొత్తంలో టూ టౌన్ పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రూరల్ మండలం కఠివరం గ్రామానికి చెందిన నీలకంఠం కృష్ణ మూర్తి, తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన పృథ్వీలు స్నేహితులు. వీరు గంజాయి సేవించడంతో పాటు పట్టణంలోని గంగానమ్మ పేట ప్రాంతంలో గంజాయి విక్రయిస్తుండగా టూటౌన్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు టు టౌన్ సీఐ రాములు నాయక్ తెలిపారు.

# అసెంబ్లీ సాక్షిగా.. ముస్లింల పెన్నిధిగా..

- మైనారిటీల ప్రతి సమస్యను సభ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే నసీర్
- రంజాన్ తోఫా మళ్లీ ప్రారంభించాలని కోరిన ఎమ్మెల్యే

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మైనారిటీల పెన్నిధిగా, వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు కంకణం కట్టుకున్న యోధుడిలా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసిర్ అసెంబ్లీ వేదికగా సోమవారం తన ప్రసంగాన్ని వినిపించారు. సభకు సీఎం చంద్రబాబు నాయుడుకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నసీర్ తొలుత ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో ముస్లింలకు 5423 కోట్ల రూపాయలు కేటాయించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే సమయంలో గత వైసిపి ప్రభుత్వం ముస్లింలకు చేసిన అన్యాయాన్ని సభ వేదికగా నిగ్గు తేల్చారు. గత ప్రభుత్వంలో మైనారిటీల కోసం రూ.2800 కోట్లు కేటాయించి అందులో రూ.1050 కోట్లు మాత్రమే వినియోగించారని సభ దృష్టికి



**మైనారిటీలకు వివాహ కానుక గురించి..**

2014 సంవత్సరంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల పిల్లల వివాహానికి రూ.50 వేలిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక లక్ష రూపాయలు ఇస్తున్నామంటూ డాబు కొట్టిందని చెప్పారు. తీరా లెక్కలు చూస్తే ఒక్కరికి కూడా లక్ష రూపాయలు చెల్లించిన దాఖలాలు లేవని మండిపడ్డారు.

**విదేశీ విద్య పథకానికి జీవం**

మైనారిటీ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలనే సదుద్దేశంతో 2014లో మౌలానా అబుల్ కలాం పేరిట విదేశీ విద్య పథకానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని మూలాన పడేసిందని వివరించారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని ప్రారంభించారని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. పీఎం జన వికాస్ కార్యక్రమం ద్వారా రూ.580 కోట్లు ఎన్డీఏ ప్రభుత్వం కేటాయిస్తే 178 కోట్ల రూపాయలు మ్యాచింగ్ గ్రాండ్ ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తెలిపారు.

**రంజాన్ తోఫా పునరుద్ధరణ కోసం**

2014లో ముస్లింల పండగను మరింత ఆనందంగా మార్చేందుకు రంజాన్ తోఫా అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని మూలన పడేసిందని, రంజాన్ పండుగను పేదలకు దూరం చేసిందని వివరించారు. మళ్లీ రంజాన్ తోఫా పథకాన్ని పునరుద్ధరించాలని సీఎం చంద్రబాబు నాయుడుని కోరారు.

**ఇమామ్, మౌజన్లకు తోడుగా..**

గత ప్రభుత్వంలో మౌజాన్లు ఇమాములకు ఇవ్వవలసిన రూ.45 కోట్లను పెండింగ్లో పెట్టారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.45 కోట్లు విడుదల చేయడమే కాకుండా రూ.90 కోట్లు బడ్జెట్లో కేటాయించారని వెల్లడించారు.

**హజ్ హౌస్ గురించి..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదులో చంద్రబాబు నాయుడు హజ్ హౌస్ ఏర్పాటు చేశారని, రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. దీని కోసం రూ.23 వేల కోట్ల కేటాయించాలని, అయితే వైసీపీ ప్రభుత్వంలో దీన్ని పట్టించుకోకుండా వదిలేసిందని పేర్కొన్నారు. కర్నూల్ లో హజ్ హౌస్ ను కరోనా సమయంలో క్వారంటైన్ సెంటర్ గస ఉపయోగించుకున్నప్పటికీ అనంతరం దాన్ని పట్టించుకోలేదని తెలిపారు.

**ఉర్దూ భాషాభివృద్ధికి చర్యలు**

ఉర్దూ భాషను ద్వితీ భాష గుర్తించేందుకు 2014-19 మధ్య సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని, ఇందులో భాగంగా నాగార్జున యూనివర్సిటీలో రెండో క్యాంపస్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఉర్దూ భాషలో కంప్యూటర్ ట్రైనింగ్ ఇచ్చేందుకుగాను రూ.7.8 లక్షలు కేటాయించారని తెలిపారు.

**పోటీ పరీక్షల విద్యార్థుల కోసం**

అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే మైనార్టీ విద్యార్థుల కోసం 4 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించారని, వీరందరికీ ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు.

**మైనార్టీ నిధుల కేటాయింపులపై..**

గత వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ కార్పొరేషన్ నిర్వీర్యం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేసేందుకు 173 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం గొప్ప పరిణామమని పేర్కొన్నారు. మైనారిటీల మహిళల స్వయం ఉపాధి కోసం 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించడం అభినందనీయమన్నారు.

**వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం..**

గత ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డ్ ఆస్తులను అన్యాక్రాంతం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలిపారు.

**మైనారిటీ పై దాడుల గురించి..**

గత ప్రభుత్వంలో మైనారిటీలపై జరిగిన దాడులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ సభకు వివరించారు. నంద్యాలకు చెందిన నజీర్ సలాం అనే వ్యాపారిని వేధించడంతో కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**మైనార్టీ హాస్టల్ సొంత భవనాల కోసం**

మైనార్టీల గుంటూరులో 3 మైనార్టీ హాస్టల్స్ ఉన్నాయని, ఇవన్నీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. మైనారిటీ హాస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం కోసం స్థలాలు ఉన్నాయని, ప్రభుత్వం దీనిపై నివేదిక తెప్పించుకోవాలని కోరారు. సి ఎస్ ఆర్ ఫండ్స్ ఇచ్చేందుకు కొందరు దాతలు సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

# మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు శ్రీకారం





- ఎయిమ్స్‌కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి
- సిఎస్ఆర్ కింద ఎలక్ట్రిక్ బస్సులను అందజేసిన మెగా ఇంజనీరింగ్
- ఉచిత బస్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది. సిఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మెగా ఇంజనీరింగ్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. లోకేష్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మెయేల్ ఫౌండేషన్ రూ.2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఒలెక్ట్ర 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డిజిపి ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒక ఛార్జీతో 150 కి.మీ. వరకు నడపగలదు. ఈ బస్సులు డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్,రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ , వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతాప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కే వి ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.కోటిరెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమరా సుబ్బరావు, తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, కొల్లి శేషు, షేక్ రియాజ్, తాళ్ల అశోక్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి పిటీషన్ ను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాధ్, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, గంగరాజు, డిఆర్ఓ షేక్. ఖాజావలి, ఆర్డిఓ కె.శ్రీనివాస రావు ప్రజల నుండి 290 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించా లన్నారు. వారు పరిష్కరించిన పిటీషన్లు గుణాత్మకంగా, సహేతుకంగా ఉందా, లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగు తుందన్నారు. బియాండ్ ఎస్ ఎల్ ఏ లో వున్న పిటీషన్లు ముందుగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్తితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిపిఓ శేషశ్రీ, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మీ, శంకర్, ప్రసాద్, డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ, ఎస్.ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య, డిఎస్ఓ కోమలి పద్మ, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏ డి సువార్త , ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్ , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన దిశగా హ్యాకింగ్ ఓటిటి చిత్రం : దర్శకుడు దిలీప్ రాజ



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి అనేకమంది బ్యాంక్ ఖాతాల్లోని తమ విలువైన నగదును కోల్పోతున్నారని సైబర్ నేరాలపై అవగాహన పెంచే విధంగా హ్యాకింగ్ అనే చిత్రాన్ని తీస్తున్నట్లు దర్శకుడు దిలీప్ రాజా పేర్కొన్నారు. స్థానిక చెంచుపేటలోని మా ఏపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మా ఏపీ వ్యవస్థాపకులు, దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ గతానికి భిన్నంగా ప్రపంచవ్యాప్తంగా సైబర్ నెరగాళ్ల హవా కొనసాగుతుందని అన్నారు. బ్యాంకు ఖాతాలను హ్యాకింగ్ చేస్తూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్ల నుండి, ఎవరికి వారు ఎలా జాగ్రత్తగా ఉండాలి, అనె కథాంశంతో, హ్యాకింగ్,ఒటిటి చిత్రాన్ని రూపొందిస్తున్నామని, దీనికి దర్శకులుగా, నరేష్, మణి వరన్ పనిచేస్తున్నారని, ఓటిటి చిత్ర వివరాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పోలీసులకు సవాలుగా మారా యన్నారు. హ్యాకింగ్ నేరాల పట్ల, ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలో తమ చిత్రం ద్వారా తెలియజేసేందుకు, నూతన కధను తీసుకున్నామన్నారు. దక్షిణ భారత దేశంలో, ఐదు భాషల్లోకి డబ్బింగ్ చేస్తామన్నారు. అనుపమ ఆర్ట్స్ పతాకంపై ఈ ఓటిటి చిత్రానికి నిర్మాత రావూరి సురేష్ బాబు, మణివరన్, నరేన్ దోనె లు దర్శకులుగా పనిచేస్తున్నారని అన్నారు. ఈసమావేశంలోకాస్ట్యూమ్ డిజైనర్ పట్నాల పార్వతి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల మాటలకు బలైపోయిన ఆంధ్ర ప్రజలు : మాజీ ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ మేజర్ న్యూస్ : వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థకు, అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని వారు తెలిపారు. బొల్లా బ్రహ్మనాయుడు మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన కింద రూ. 3,900 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తుంది ఇంతవరకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కారణంగా. ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోడంతో విద్యార్థులు చదువులు కొనసాగించలేక, పనులకు వెళ్తున్నారు, కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తుంటే దీన్ని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం సహించబోదు, పోరాడుతుందని తెలిపారు. విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై నిరసనగా " మార్చి 12 " విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి పల్నాడు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రతి విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రులు మరియు వైయస్ ఆర్ సీపీ నాయకులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.



# బీఈడీ ప్రశ్నాపత్రం లీకేజీ నిందితుల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

మందిని తమ కోచింగ్ సెంటర్ వైపు ఆకర్షించు నిమిత్తం వినుకొండ లోని వివేకానంద కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థ కరస్పాండెంట్ , డైరెక్టర్ సయ్యద్ రఫీక్ అహ్మద్ అనే వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకున్నారు., ఆ సంస్థ ద్వారా విద్యార్థులను బీఈడీ పరీక్షలు రాయిస్తూ ఉంటారు. . ఈ క్రమంలో ఈనెల 7 తేదీ మధ్యాహ్నం సుమారు 1:20 గంటల సమయంలో పర్స్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్మెంట్ అనే బిఈడి కోర్స్ ప్రశ్న పత్రాన్ని ఉద్దేశపూర్వకంగా పరీక్ష సమయానికి ముందు అనధికారికంగా లీక్ చేసి వాటిని సామాజిక మాధ్యమం ద్వారా ఒరిస్సా రాష్ట్రం చెందిన వారికి పంపినట్టు గుర్తించారు. . కావున ఈ బీఈడీ ప్రశ్నాపత్రాన్ని అనధికారికంగా పరీక్ష సమయానికంటే ముందే లీక్ చేసిన వినుకొండకు చెందిన శ్రీ వివేకానంద కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థ, ఒరిస్సాకు చెందిన వ్యక్తులను మొత్తం పదిమందిని పెదకాకాని పోలీస్ లు అరెస్టు చేశారు. ఈ ప్రశ్న పత్రం లీకేజీ కేసులో రెండు రోజుల్లోనే నిందితులను పట్టుకొని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన నార్త్ డిఎస్పి మురళీకృష్ణ , పెదకాకాని సిఐ నారాయణస్వామి వారి సిబ్బందికి ఎస్పీ సతీష్ కుమార్ అభినందనలు తెలిపారు.. అరెస్టు కాబడిన నిందితుల వివరాలు వెల్లడించారు. సయ్యద్ రఫిక్ అహ్మద్, ఎన్టీఆర్.రోడ్, విఠరాజు పల్లి, వినుకొండ గ్రామం, దుపాటి సురేష్ కుమార్, వాటర్ ట్యాంక్ దగ్గర, పెద్దవరం గ్రామము, నూజెండ్ల మండలం, ధార స్వర్ణ రాజ్, రెండవ లైన్ హనుమాన్ నగర్, వినుకొండ, సంతోష్ కుమార్ సాహు, అంగుల్ టౌన్, ఒరిసా, బిష్ణు ప్రసాద్ పత్రో, బరంపురం మండలం, గంజాం జిల్లా, ఒరిసా, సుకాంత్. బెహెరా, నిసిమ్ కోయిల్ మండలం, కటక్ జిల్లా, ఒరిసా, పురుషోత్తం ప్రదాన్, బైపరిగూడ గ్రామం & మండల్, కోరంపూర్ జిల్లా, ఒరిసా ధీరేన్ కుమార్ సాహు మధుసూదన్ నగర్, భువనేశ్వర్ శాస్త్రి నగర్, నయాపల్లి కార్ధ, ఒడిశా, బైరవచౌక్కా గ్రామం, బేద్ మండలం జిల్లా, ఒరిసా : మిలాన్ తృష్టి తొందపడ మండల్, రాయఘడ్ జిల్లా, ఒరిసా రాష్ట్రంగా గుర్తించారు. వీరిపై కేసు నమోదు అయింది . పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

పాటు రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని గుర్తు చేశారు. వ్యవసాయంలో కార్పొరేటీకరణను అనుమతించడానికి జరుగుతున్న కుట్రను రైతులు ఉత్తరాది రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఉద్యమించి నిలువరించారని తెలిపారు. రైతుల ఆందోళనకు తలోగ్గిన మోడీ ప్రభుత్వం ఈ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించినప్పటికీ అంబానీ, ఆదాని ఒత్తిడి మేరకు మళ్ళీ ఏదోరూపంలో వీటిని అమలు చేయడానికి సన్నద్ధమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా గత నాలుగేళ్లుగా రైతులు ఉద్యమిస్తూనే ఉన్నారని తెలిపారు. స్వామినాథన్ సిఫార్సుల అమలులో భాగంగా ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి కనీసం మద్దతు ధరలు నిర్ణయించాలని ఈ మేరకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు రాలేదన్నారు. పంజాబ్ లో కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానం చేసిందని రాష్ట్రంలో కూడా ఇలాగే తీర్మానం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, కేరళలో రైతులకు కనీసం మద్దతు ధర రాకపోతే ధాన్యానికి బోనస్ ఇస్తున్నారని రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం మాత్రం ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు 14 లక్షల రూపాయల రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లలో రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేదన్నారు. 1990లో దేవీలాల్, 2008లో మన్మోహన్ సింగ్ రైతులకు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో ఎటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వటం లేదన్నారు. మిర్చి ధర పడిపోయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు రైతులను ఆదుకోలేదన్నారు. రెండు మూడు వేల కోట్ల రూపాయలతో పూర్తయ్యే నీటిపారుదల ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఒకేసారి రూ.80 వేల కోట్ల తో గోదావరి – బనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలని ప్రయత్నించటం విడ్డూరంగా ఉందన్నారు. 1983 నుంచి హిందూపురంలో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తున్నా ఆ నియోజకవర్గంలో సాగు, తాగునీరు అందటం లేదన్నారు. గుంటూరు చానల్ అభివృద్ధి, వరికపూడి సెల ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేస్తున్న టిడిపి ప్రభుత్వము రూ.80వేల కోట్లతో బనకచర్ల చేపడతామని చెప్పడం ద్వారా కాంట్రాక్టర్లను బాగు చేయడం కోసమేనన్నారు. కాంట్రాక్టర్ ల నుంచి రాజకీయ నాయకులకు ముడుపులు అందుతాయి అన్నారు. ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులను గిరిజనులను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మతతత్వ విషయాలను తెరపైకి తీసుకువచ్చి ప్రజల జీవన విధానం అభివృద్ధికి ఏమాత్రం దృష్టి సారించడం లేదన్నారు. రైతుల గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధారణ ప్రజల అభివృద్ధి గురించి మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పి.4 విధానం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. సభకు అధ్యక్షత వహించిన సీనియర్ రైతు నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ రైతులకు మద్దతుగా రాకపోతే కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద రైతులను ఆదుకోవాల్సి ఉందన్నారు. కానీ ఏడాది బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధిని రద్దు చేసిందన్నారు. రాష్ట్రంలో కూడా కేవలం రూ. 300 కోట్లు మాత్రమే ధరల స్థిరీకరణ నిధిని కేటాయించారని ఆయన తెలిపారు. కోకో రైస్ సంగం నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 29 ఏళ్లు అయినా ఇంతవరకు పూర్తి కాలేదన్నారు. రాయలసీమలో హంద్రీనీవా గాలేరు నగరి తదితర కీలకమైన ప్రాజెక్టులను ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్ర రైతు సంగం అధ్యక్షులు వి. కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, వివిధ రైతు సంఘాల నాయకులు సి.హెచ్. వెంకటేశ్వర్లు,చుండూరు రంగారావు, గొల్ల రాజమోహన రావు, ఎం హరిబాబు, పి జమలయ్య ,వెంకటరెడ్డి, ఆంజనేయులు, ఎం సూర్యనారాయణ. హనుమారెడ్డి, వివిధ రైతు సంఘాల జిల్లా నాయకులు కంచు మాటి అజయ్ కుమార్, ఉల్లిగడ్డ నాగేశ్వరావు, పచ్చల శివాజీ, వేల్పూరి నరసింహారావు, కొల్లి రంగారెడ్డి ఈమని అప్పారావు, బైరగాని శ్రీనివాసరావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ షష్టి, మెడికల్ యూనియన్ నాయకులు రాష్ట్ర నాయకులు కుమార్, సలీం తదితరులు ప్రసంగించారు. ప్రజానాట్యమండలి కళాకారులు రైతుల సమస్యలపై పలు గీతాలను ఆలపించారు.

## చెత్తను సేకరించే వృత్తి నుంచి ఎస్టీలు వ్యాపారంలోకి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ డి బి ఆర్ సి సంస్థ మీకు ఇచ్చిన బండ్లను వ్యాపార రంగంలో ఉపయోగ పెట్టుకుని అభివృద్ధిని సాధించాలని, బండ్లను పాడు చేసుకోకుండా భవిష్యత్తులో మీరు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉపయోగపడుతుందని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి చదివించాలని, ప్రభుత్వం కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా విద్య అందిస్తుందని ప్రభుత్వం మరియు డి బి ఆర్ సి సంస్థ ఇస్తున్నటువంటి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని మీ జీవితాలలో మార్పు సాధించేందుకు మీరు కృషి చేయాలని, దానితోపాటు ప్రభుత్వం, కూడా మీ అభివృద్ధికి కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప నరసరావుపేట ఏరియా కోఆర్డినేటర్ తోకల సాంబయ్య బల్ల బండ్లు హక్కుదారులు పాల్గొన్నారు. డిబిఆర్సి చేస్తున్నటువంటి సహాయ, సహకారాలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు డి బి ఆర్ సి సంస్థ డైరెక్టర్ అల్లడి దేవకుమార్, డిప్యూటీ డైరెక్టర్ శామ్యూల్ అనిల్ కుమార్ ని అభినందించారు.

## అస్పృశ్యులకు విద్య నేర్పిన తొలి ఉపాధ్యాయురాలు పూలే

**» మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్**



**గుంటూరు మేజర్ న్యూస్:** భారతదేశ సమాజంలో అస్పృశ్యులకు విద్య నేర్పిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం వీసీకే పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కే.జయసుధ ఆధ్వర్యంలో అరండల్ పేట లోని అమరావతి బుక్ హౌస్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముందు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి సీనియర్ న్యాయవాది వైకే పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమానికి కవి, జర్నలిస్ట్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలోని కుల సమాజం కారణంగా చదువులకు దూరమైన అస్పశులకు అగ్రవర్ణ సమాజాన్ని ఎదిరించి ధైర్యంగా చదువులు చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారని వివరించారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ కుమార్ మాట్లాడుతూ అగ్ర వర్ణాల దాడిలో బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాతమళ్లీ మరొక చీరలు ధరించి చదువులు చెప్పేవారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పి.వి.రమణయ్య, సుబ్రహ్మణ్యం, ఆర్టీఐ యాక్టివిస్ట్ ప్రశాంతి, రాయపూడి మరియదాస్, కట్టా రాజు, బెజవాడ సాంబయ్య, మద్దు రత్న సుందరరాజు, డెన్నిస్ రాయ్, ప్రేమ్, ఆర్.పి.ఐ. నాయకులు వై.లక్ష్మీనారాయణ, మస్తాన్ రెడ్డి, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడికి -మరణం లేదు

**▶▶ ఘనంగా ఆదర్శ కమ్యూనిస్టు, నరిశేటిగురవయ్య 7వ వర్ధంతి**

**▶▶ పేదలకు దుప్పట్ల పంపిణీ,వృద్ధులకు అన్నదానం**





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** రైతు సంఘం ఏపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, ఎపిసిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సిపిఐ నియోజకవర్గ మాజీ కార్యదర్శి, కీర్తి శేషులు కామ్రేడ్ నరిశేటి గురవయ్య మాస్టారు 7వవర్ధంతి లెనిన్ నగర్‌లో ఆయన విగ్రహం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభిమానులుమాట్లాడుతూ ప్రజా నాయ కుడికి మరణం లేదని, ఆదర్శ కమ్యూనిస్టు నేతగా, పేద ప్రజల గుండెల్లో ఆయన బ్రతికే ఉన్నారని గురవయ్య ఉన్న అనుబంధాన్ని సంస్మరణ చేసుకున్నారు. గురవయ్య మాస్టారు కుటుంబ సభ్యులు న్యాయవాది,నరిశేటి వేణు గోపాల్, తాండవ కృష్ణ , సుభాషిని, విమల, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నకేశవ, మన్నెం నరసింహారావు, ఏఐటి యుసి నియోజకవర్గ అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, జంపని నరసింహారావు, శ్రీహరి ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్, బాబు, బాబు, రమేషు, తెలుగు దేశం పార్టీ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పూజల వెంకట కోటయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాదంశెట్టి వేదాద్రి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, మారూరి లింగారెడ్డి, స్థానిక న్యాయవాదులు కె.వి భాస్కర్ రెడ్డి. దివ్వెల శ్రీనివాసరావు, బంకా సంగీతరావు, గంగూరి అజయ్ కుమార్, కళ్ళం వీర భాస్కర్ రెడ్డి, వేద విద్యా సంస్థల డైరెక్టర్ చింతాదరమేష్, పోట్ల ఆంజనేయులు, ప్రజా ప్రయోజనాల సంఘాల నాయకులు కంబాల ఆనంద్. జి శ్రీనివాస రావు, సీతా రామయ్య, కే హనుమంతరావు, తుళ్లూరి నరసింహా రావు, బాల చెన్నయ్య, కోవాలి ఆనంద్ రాసయ్య, తదితరులతో పాటు సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, గురవయ్య గారి అభిమానులు, ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. కామ్రేడ్ సునీత, బాల కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వడ్డవల్లిలోని మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు నరిసేటి తాండవ కృష్ణ ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**పెదకాకాని,మేజర్ న్యూస్ :-** పెదకాకాని శాఖ గ్రంధాలయంలో శాఖా గ్రంధాల అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128 వ, వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఎస్ ఎల్ స్కూలు ప్రధానోపాధ్యాయులు కొల్లిపర ఆనందరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలు కొనియాడారు. అనంతరం విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండమోడులో ఉచిత మెగా వైద్య శిబిరం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** రాజు పాలెం మండలం కొండ మోడులో ఉచిత మెగా వైద్య శిబిరం మంగళవారం జరగనుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో గుండె, ఎముకలు, కీళ్లు, థైరాయిడ్, నెమ్ము, బిపి, షుగరు, ఆయాసం, కళ్ళు తిరుగుట, వాంతులు, వ్యాధులకు తగిన పరీక్షలు నిర్వహించిఉచితంగా మందులు ఎవరు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.


## వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవంపై దాడి చేసిన ముస్లింలను అరెస్ట్ చేయాలి



**గుంటూరు, మేజర్ న్యూస్:** రాయచోటిలో వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవం పైన ముస్లింలు చేసిన దాడికి నిరసనగా సోమవారం గుంటూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట విశ్వహిందూ పరిషత్,హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకులు రాఘవులు మాట్లాడుతూ స్వామివారి ఊరేగింపు జరుగుతున్నటువంటి సమయంలో కావాలనే కొందరు ముస్లింలు ఊరేగింపు పైన రాళ్ల రువ్వి దాడి చేయడం ఊరేగింపుని ఆపేటువంటి ప్రయత్నాలు చేసిన కారణంగానే గొడవ మొద లైంది. గొడవలను ఆపడంలో పోలీసులు వైఫల్యం చెంది, ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవటానికి పోలీసు వాళ్లు ఏకపక్షంగా హిందువుల పైన కేసులు బనాయించారన్నారు. హిందువుల పైన జరిగినటువంటి దాడికి హిందువులనే బాధ్యులుగా చేస్తూ కేసులు కట్టడం శోచనియమన్నారు. ఈ సంఘటనలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెంది శాంతిభద్రతలను కాపాడలేకపో యారని పేర్కొన్నారు. అక్కడున్నటువంటి స్థానిక ఎస్సై నర్సింహారెడ్డి ఆర్ఎస్ఎస్, వి.హెచ్.పి సంస్థల పేర్లను ఎఫ్ఐఆర్లో జోడించి కేసులు కట్టారు. ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించి రాయచోటి ఎస్సై నరసింహారెడ్డి పైన అలాగే అక్కడ ఉన్నటువంటి పోలీస్ అధికారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో మరెక్కడ పునరావృతం కాకుండా చూసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రి కలెక్టర్ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి నవీన్ రెడ్డి, రమణమూర్తి, విశ్వ హిందు పరిషత్ రాష్ట్ర నాయకులు గోపికృష్ణ, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం సెక్రటరీగా స్వామి మాస్టర్ ఎంపిక

**- మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డికి చిరుసత్కారం**



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంటలెక్చువల్ ఫోరం సెక్రటరీగా స్వామి మాస్టర్ నియమితులయ్యారు. ఈమేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రం అందుకున్నారు. సోమవారం స్థానిక గుంటూరు రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని స్వామి మాస్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గోపిరెడ్డిని శాలువా, పూలమాలతో చిరుసత్కారం చేశారు. అనంతరం స్వామి మాస్టర్ మాట్లాడుతూ.. ఈ పదవికి తన పేరు సూచించిన మాజీ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. తనను పార్టీ గుర్తించి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధినేత, నరసరావుపేట ఇంఛార్జి గోపిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తానని, పార్టీని బలోపేతం చేసి తిరిగి పార్టీ అధికారంలోకి కృషి చేస్తానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామి మాస్టర్ 50 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దారు. వారందరూ సమాజంలో నేడు గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నారని, అటువంటి మంచి వ్యక్తికి పార్టీ సముచిత స్థానం కేటాయించి గౌరవించిందన్నారు. స్వామి లాంటి మేధావులు అవసరం పార్టీకి ఎంతగానో ఉందని, ఆయన వైఎస్సార్ పార్టీలో చేరిన దగ్గర నుండి పార్టీ అభివృద్ధికి ఎంతో కష్టపడ్డారని, భవిష్యత్తులో కూడా పార్టీ ఎదుగుదలకు అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ప్రచారం చేసుకోకపోవడం వల్ల ఇబ్బంది పడ్డామని ,ఇప్పుడు మీకు ఇచ్చిన పదవులతో కూటమి ప్రభుత్వం తప్పులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. పార్టీలో పదవులు అలంకార ప్రాయం కాకూడదని, ఒక బాధ్యతగా తీసుకొని పార్టీలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. స్వామి మాస్టర్ ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, స్వామి మాస్టర్ నో శాలువాతో సన్మానించి.. అభినందనలు తెలియజేశారు.

## నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు అమ్మితే కఠిన చర్యలు



**గుంటూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వము వారి ఉత్తర్వుల మేరకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేధించామని నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఆనంద్ కుమార్ తెలిపారు. సోమ వారం స్థానిక ప్లాస్టిక్ వస్తువుల హోల్ సేల్ అమ్మకం దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు (120 మైక్రానుల కంటే తక్కువ మందం కలవి), ప్లాస్టిక్ షీట్స్, ప్లాస్టిక్ PVC బ్యానర్లు( 100 మైక్రానుల కంటే తక్కువ మందం కలవి), థర్మోకోల్స్, ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులు, కప్పులు, ప్లాస్టిక్ జెండాలు మొదలైనవి అమ్ముట నిషేదించ డమైనదన్నారు. కనుక ఇందుకు విరుద్ధముగా హోల్ సేల్ వ్యాపారస్తులు ప్లాస్టిక్ వస్తువుల అమ్మనవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. జరిమానాలు విధిస్తామని తెలిపారు. పై తెలిపిన చర్యల తరువాత కూడా ప్లాస్టిక్ వస్తువుల అమ్మకము నిర్వహించినచో సదరు వ్యాపార సంస్థలను మూసి వేయించుటకు తగు చర్యలు తీసుకొనబడునని హెచ్చరించియున్నారు. ఈ సమావేశములో మునిసిపల్ శానిటరీ ఇన్ స్పెక్టర్ M. విజయ సారధి, స్థానిక ప్లాస్టిక్ వస్తువుల హోల్ సేల్ అమ్మకం దారులు పాల్గొనియున్నారు.



## పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

మంగళగిరి, మేజర్ న్యూస్: రంజాన్ పండుగ సందర్భంగా హల్ ఎహ్ సాన్ ఫౌండేషన్ విజయవాడ వారి సహకారంతో నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. సోమవారం మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారకనగర్ లో ఫౌండేషన్ కన్వీనర్ మొహమ్మద్ బకియతుల్లా ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హల్ ఎహ్ సాన్ ఫౌండేషన్ కన్వీనర్ మొహమ్మద్ బకియతుల్లా మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా యర్రబాలెం బసవతారక నగర్‌కు చెందిన 15 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మస్జిద్ కమిటీ ప్రతినిధులు నాగరాజు నాయుడు(ఇస్మాయిల్), షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 12న వైసీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'

**జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపు**



నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్: వైసీపీ అధినేత జగన్ పిలుపు మేరకు నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 12న విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై తలపెట్టిన "యువత పోరు" జయప్రదం చేయాలని కోరారు. సోమవారం గుంటూరు రోడ్డు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా గోపిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పడాల శివారెడ్డి, గుంటూరు జిల్లా స్టూడెంట్స్ వింగ్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి ఆకాష్ కుమార్, వేణు, నరసరావుపేట పట్టణ నాయకులు షేక్ కరీముల్లా, మాజీ డైరెక్టర్లు సుజాత పాల్ ,పాలపర్తి వెంకటేశ్వరరావు ,కందుల ఎజ్రా, స్వామి మాస్టర్, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ పచ్చవ రవి , బీసీ సంఘం నాయకులు అచ్చి శివకోటి, మర్రిపూడి రాంబాబు, బత్తుల రవి, సిలార్ బాషా, తురక నాగుల్ మీరా, శివరాత్రి అశోక్, కోటా చిన్న బాబు, భూదాల కళ్యాణ్, చిన్ని, సయ్యద్ జాఫర్, హన్ను పాల్గొన్నారు.

## ఔషధ దుష్ప్రభావాల రిపోర్టింగ్‌పై వర్క్‌షాప్




గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మకోవిజిలెన్సు, ఔషధ దుష్ప్రభావాల రిపోర్టింగ్‌పై వర్క్‌షాప్‌ను ఫార్మకాలజీ విభాగం వారు ఈనెల 5వ తేదీన నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కాటూరి మెడికల్ కాలేజీ ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ ఎ.మీనాకుమారి ఫార్మకోవిజిలన్సు గురించి మాట్లాడుతూ ఔషధాల అడ్వార్స్ డ్రగ్ రియాక్షన్స్ అనే విషయాలను వర్కుషాప్ ద్వారా విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి విచ్చే సిన ముఖ్య అతిధిని కళాశాల యాజమాన్యం శాలువ, మెమెంటోతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు , ఫార్మ్. డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మకాలజీ హెచ్.ఒ.డి డాక్టర్ డి. బ్రహ్మశ్రీనివాస రావు, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటీ నాయుడు, బీద రవిచంద్ర, కావలి గ్రీష్మకు శుభాకాంక్షలు తెలిపిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, మేజన్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో బడుగు బల హీన వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనమే ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక అన్నారు. గురజాల ఎమ్మెల్యే యర పతినేని శ్రీనివాసరావు. పార్టీకి 3 స్థానాలకు అవకాశం వస్తే రెండింటినీ బీసీ నాయకులకే ఇవ్వడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆది నుంచి బీసీలపై చూపే ఆదరాభిమానాలు, కల్పించే అవకాశాలకు మరో ఉదాహరణగా పేర్కొన్నారాయన. ఏపీ ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ నుంచి అవకాశం దక్కించు కున్న బీసీ నాయకులు బీటీ నాయుడు, బీద రవి చంద్రలను సోమవారం కలసి అభినం దించారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు. ఎస్సీ కోటాలో అవకాశం దక్కించుకున్న కావలి గ్రీష్మకు శుభాభినందనలు తెలియచేశారు. వారి నామి నేషన్ల కార్యక్రమం సంద ర్భంగా ప్రత్యేకంగా కలసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన యరపతి నేని ఎంతోకాలంగా పార్టీలో ఉంటూ, కష్ట కాలంలో సేవలు అందించిన వారి శ్రమకు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల రూపంలో ప్రతిఫలం దక్కినందుకు ఎంతో సంతోషంగా అనిపిస్తోంద న్నారు. ఏ అవకాశం వచ్చినా దళిత, బహుజ నులకు అవకాశాలివ్వడం ద్వారా తెలుగుదేశం అంటే శ్రమజీవుల పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు నిరూపిస్తున్నారని పేర్కొన్నారు.

## పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను వెంటనే పరిష్కరిస్తున్నాం

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను భాధ్యతగా అధికారులు సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 18 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయ గలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాల న్నారు. డయల్ యువర్ కమిషనర్‌కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటిక ప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, డిసిపి సూరజ్, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఉపా సెల్ పిఓ రామారావు, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

### కుక్కలను పట్టుకొని తరలించిన అధికారులు.

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోళ్లపాడు ఎస్సీ కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో " అధికారమా ఇంత నిర్లక్ష్యమా " శీర్షికతో నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించారు. గ్రామమంతా పర్యటించి వీధి కుక్కలను పట్టుకుని సుదూర ప్రాంతాల్లో వదిలివేశారు. సత్వరం స్పందించడంతో స్థానికులు అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య
10 Mar 2025 - Page 5


సోమవారం 10 మార్చి 2025 | నేటి దినపత్రిక సూర్య

అధికారమా"... ఇంత నిర్లక్ష్యమా..?

- పెంపుడు కోళ్లను తింటున్న వీధి కుక్కలు.
- ఫిర్యాదు చేసినా..స్పందించని పంచాయతీ అధికారులు.



## త్రాగునీటి సరఫరా సమయంలో ఎమినిటి కార్యదర్శి

## క్లోరిన్ శ్యాంపిల్స్ తీయాలి

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా త్రాగునీటి సరఫరా జరిగే సమయంలో ప్రతి ఎమినిటి కార్యదర్శి క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, శ్యాంపిల్స్ రిపోర్ట్ కమిషనర్ చాంబర్ కి అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కమిషనర్ నాజ్ సెంటర్ లోని రిజర్వాయర్ లో త్రాగునీటి శ్యాంపిల్ పరిశీలించి, క్లోరిన్ శాతాన్ని తనిఖీ చేశారు. ప్రతి కార్యదర్శి తీసిన శ్యాంపిల్స్ వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదు చేసి, కమిషనర్ చాంబర్ కి కూడా నివేదిక ఇవ్వాలన్నారు. ఎక్కడైనా కలుషిత నీటి సరఫరా జరుగుతున్నట్లు గుర్తిస్తే యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కారానికి ఇంజినీరింగ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, అమ రావతి రోడ్‌లో ప్రజారోగ్య కార్మికులతో మాట్లాడుతూ ఉదయాన్నే ప్రధాన రోడ్లు శుభ్రం చేసే కార్మికులు తప్పనిసరిగా రేడియం జాకెట్స్ ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారులు ట్రాఫిక్ పెరిగే సమయానికి శుభ్రం చేసేలా ఇన్స్పెక్టర్లు తగిన కార్మికులను కేటాయించాలన్నారు. అలాగే ఆయా రోడ్లపై, డ్రైన్లలో వ్యర్థాలు వేసే కమర్షియల్ సంస్థలను గుర్తించి, భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించడం, పునరావృతం అయితే సీజ్ చేయాలని స్పష్టం చేశారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి




**వినుకొండ మేజర్ న్యూస్** గ్రాడ్యుయేట్ అమలు చేయాలని మినీ సెంటర్లో మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ జీవో ఇవ్వాలని కోరుతూ సోమవారం రోజు వినుకొండ MRO ఆఫీస్ లో అంగన్వాడి వర్కర్స్ ఆధ్వర్యంలో MRO సురేష్ నాయక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్ సీనియర్ నాయకురాలు ప్రసన్నాంబ మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్స్ అనేక సేవలు అందిస్తున్నారు. అంగనవాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లో నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు గతంలో 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము. ఈ కార్యక్రమంలో షేక్ షకీల, షేక్ మున్నీ, ఉమా శంకరి నీరజ, పద్మ, నీలిమ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో AITUC నాయకులు బూదాల శ్రీనివాసరావు, కొండ్రపుట్ల సుభాని, రాయబారం వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## అనధికార ఆక్రమణల తొలగింపు తప్పనిసరి

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్ల విస్తరణ, అనధికార ఆక్రమణల తొలగింపు తప్పనిసరని, నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం కమిషనర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి, జిఎంసి అధికారులతో కలిసి టిజెపిఎస్ కాలేజి సెంటర్, కంకరగుంట ఆర్యుబి, బ్రాడీపేట 1వ లైన్ ప్రాంతాల్లో పర్యటించి, ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు త్వరలో ప్రారంభం కానున్నందున ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాస్టర్ ప్లాన్ మేరకు రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని, 10 రోజుల్లో ఆర్డీపిలు సిద్దం చేసి, పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ మరలింపులో కంకరగుంట ఆర్యుబి చాలా కీలకమని, సదరు ప్రాంతంలో స్థానిక ఎంఎల్ఏ, ట్రాఫిక్ పోలీసుల సూచనల మేరకు తీసుకోవాల్సిన పనులకు అనుమతులు మంజూరు చేశామన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా జిఎంసి నుండి కృషి చేస్తామన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఈఈ కోటేశ్వరరావు, ఏసిపి రెహ్మాన్, ఎస్ఎస్ సోమశేఖర్, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, అడకా పద్మావతి, అందుగుల సంతోష్, జిఎంసి అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 17న స్టాండింగ్ కమిటీ సమావేశం

**- 11 లోపు ప్రియాంబుల్స్ అందజేయండి - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్: ఈ నెల 17న నిర్వహించనున్న స్టాండింగ్ కమిటీ సమావేశానికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు, వివిధ పనులు నిర్వహించుటకు ప్రియాంబుల్స్ ఈ నెల 11 వ తేదీ లోపు అందజేయాలని కౌన్సిల్ సెక్రటరీకి అందజేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు నగర పాలక సంస్థ విభాగాదిపతులను ఆదేశించారు. సోమవారం కమీషనర్ ఛాంబర్ నందు స్టాండింగ్ కమిటీ సవేశం నిర్వహణ పై విభాగాదిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించకపోవడం నగరంలో నివహించవలసిన వివిధ అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని, నూతనంగా ఏర్పడిన స్టాండింగ్ కమిటీ సభ్యులతో ఈ నెల 17న సమావేశం నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుటకు మంగళవారం సాయంత్రంలోపు ప్రియాంబుల్స్ ను కౌన్సిల్ సెక్రటరీకి అందజేయాలన్నారు. సదరు సమావేశం నందు అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, టి. వెంకటకృష్ణయ్య, సెక్రటరీ పి. శ్రీనివాసరావు, యం.హెచ్.ఓ రవిబాబు, యస్.ఈ నాగమల్లెస్వర రావు, ఈ.ఈ లు సుందరరామిరెడ్డి, కోటేశ్వర రావు, ఏ.డి.హెచ్ శ్రీనివాసరావు, వేటర్నరి సివిల్ సర్జన్ వెంకటేశ్వర రావు, పి.ఓ రామారావు, మేనేజర్ బాలాజీ బాషా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం



పిడుగురాళ్ల మేజర్ న్యూస్:ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆహారానికి ఎంతో రుచిగాను ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద స్టాల్ ఏర్పాటు చేసి అనేక రకాల ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల స్థాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు కె పురుషోత్తం మాట్లా డుతూ ప్రతి సోమవారం పట్టణంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముతామన్నారు. విందులకు, వివాహాలకు ముందుగా మా నెంబర్ కు ఫోన్ చేస్తే సరసమైన ధరలకు కూరగాయలు అందజేస్తామన్నారు. ఫోన్ నెంబర్ 9949930265 కు ఫోన్ చేసి అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు కూడా ఈ విధంగా స్టాల్ ఏర్పాటు చేసి అందరికి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందజేయడానికి ముందుకు వస్తామని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు.

# కోకో గింజల కొనుగోలు సమస్యలు పరిష్కరించండి

- కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించండి..
- రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయం ముందు కోకో రైతుల ధర్నా..
- ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సివి హరినాథ్ రెడ్డికి వినతి పత్రం



గుంటూరు మేజర్ న్యూస్: కోకో గింజల కొనుగోలు సమస్యను పరిష్కరించాలని, కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులోని రాష్ట్ర ఉద్యాన శాఖ కార్యాలయం ముందు కోకో రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సివి హరినాథ్ రెడ్డికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు బొల్లు రామకృష్ణ,జె.కాశీ బాబు, కోనేరు సతీష్ బాబు,బోళ్ళ వెంకట సుబ్బారావు మాట్లాడారు. కోకో గింజలు కొనుగోలు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కోకో రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన చేశారు. కంపెనీలు విదేశాల నుండి కోకో గింజలు దిగుమతి చేసుకున్నామని రైతులను బెదిరిస్తూ,కంపెనీలు సిండికేట్ గా మారి కోకో గింజల ధరను తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేయగా ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కోకో గింజల కొనుగోలు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోకో ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంచుమాటి అజయ్ కుమార్, కోకో రైతులు వెలిశెట్టి సోమరాజు,కె.నరేష్ పలువురు కోకో రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం లో కలెక్టర్ పరిశీలన



మంగళగిరి మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 11న మంగళగిరి మండలం నీరుకొండ గ్రామంలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే "పాపులేషన్ డైనమిక్ డెవలప్మెంట్ " సదస్సుకు హాజరుకానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగ లక్ష్మి సంయుక్త కరెక్ట్ ఏ భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, ముఖ్యమంత్రి భద్రత సిబ్బందితో కలిసి పరిశీలించారు. యూని వర్సిటీలో ముఖ్యమంత్రి వర్యులు ప్రారంభోత్సవం చేయనున్న సి.వి.రామన్ బ్లాక్ , ప్రసంగించే అబ్దుల్ కలాం ఆడిటోరియం ప్రదేశాలను పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమానికి విధులు కేటాయించిన అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.నారాయణరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్లానింగ్ వి.ఆర్.అలపర్తి, సెక్రెటరీ ప్లానింగ్ అనంత్ సింగ్ , రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్ కుమార్, సిఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, జనరల్ మేనేజర్ రమేష్ బాబు, మీడియా కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పీ4 సర్వే



నూజెండ్ల మేజర్ న్యూస్:- పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యులతో చేపట్టిన పీ4 సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం విఆర్ఓ, సర్వేర్లు, జేఎల్ఎమ్స్ ( జెఎల్ ఎమ్) కి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్ని రకాల సర్వేలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలకు అందరూ సహకరించి మండలాన్ని ముందంజలో ఉండే విధంగా చేయాలని కోరారు.

# మహిళలకు స్ఫూర్తి "సావిత్రి బాయి పూలే"



నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలో పెద్దవరం గ్రామంలోని పాఠశాలలో సావిత్రి భాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం పాఠశాల అసెంబ్లీ సమయమున ఆమె చిత్రపటానికి పూలమాలవేసి పూలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మరియు జ్యోతిరావు పూలే ఇద్దరూ కూడా అణగారిన వర్గాల హక్కుల కొరకు ఎంతోమందికి విద్యను అందించిన ఆదర్శ దంపతులు అని తెలియజేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని ప్రతి సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. ఆడపిల్లల చదువుకై ఆమె పోరాడిన తీరు మరియు సమాజం నుండి ఎదుర్కొన్న అవమానాలను విద్యార్థులకు వివరిస్తూ బాలికలందరు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వచ్చినప్పుడే ఆమెకు నిజమైన నివాళి అవుతుందని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేస్తూ బాలికలందరూ బాగా చదువుకొని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం టిడిపి నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన కంచర్ల సునందిని కి 5,80,323, రూపాయల చెక్కును, నందికొల్ల వసంత లక్ష్మి కి 2,02,209,రూపాయల చెక్కును,గుమ్మడి శివ ప్రసాద్ కు 64,692రూపా యల చెక్కును, భావన అభిరామ్ 41,174, రూపాయల చెక్కును,కొడపల్లి కృష్ణ 37,292 రూపాయల చెక్కును, పామార్తి దుర్గాప్రసాద్ 30,000 రూపాయలు చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి స్థానిక శాసన సభ్యులు నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు నడపన దుర్గారావు, బోయపాటి రమేష్, జాలాది సందీప్,కంచర్ల బద్రి, నాగళ్ళ రామకృష్ణ, నాగేశ్వరావు, నాగమణి, కుర్రా శ్రీనివాసరావు, బొర్రా శ్రీకాంత్,కొప్పాక ఓంకార్, అమీర్ బేగ్ పాల్గొన్నారు.

# ఘనంగా జోసిల్ కంపెనీలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు

**- కార్మికుల భద్రతే జోసిల్ కంపెనీ లక్ష్యం - భద్రత పై వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న డీజిఎం - కార్మికులచే భద్రతా ప్రతిజ్ఞ చేయిస్తున్న కంపెనీ సెక్రటరీ డీజీఎం ఫైనాన్స్ కోటా రఘురాం**







మేడికొండూరు,మేజర్ న్యూస్ :మండల పరిధిలోని డోకిపర్రు జోసిల్ కంపెనీలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు ఈనెల 4వ తేదీన ప్రారంభమై 10 సోమవారం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాన్ని ఉద్దేశించి జోసిల్ కంపెనీ సెక్రటరీ డీజీఎం ఫైనాన్స్ కోటా రఘురాం మాట్లాడుతూ కార్మికుల భద్రత కొరకు కంపెనీ అన్ని రకాల సహకారంతో ముందుంటుందని తెలిపారు. భద్రత అంటే ఒక వ్యక్తితో కాకుండా అందరూ కలిసి సమిష్టి కృషితో చేస్తేనే అది సాధ్యమవుతుందని తెలిపారు. చేస్తున్న ప్రతి పని అది ఎంత స్థాయి అనేది ముఖ్యం కాదని ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో భద్రత అనేది ఒక అలవాటుగా కొనసాగించాలని సూచించారు. మారు తున్న కాలానుగుణంగా కంపెనీలోని అన్ని విభాగాలలో ప్రమాదాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరికరా లను కార్మికులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. కంపెనీ ఇంజనీరింగ్ విభాగ మేనేజర్ కందుల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ భద్రత అనే అంశం పైన జోసిల్ కంపెనీలోని సమీప గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో పలు విభాగాలకు సంబంధించినటువంటి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అదే విధంగా కంపెనీ సిబ్బంది, కార్మికుల కుటుంబాలలోని మహిళలకు వంటగదిలో గ్యాస్ పట్ల తీసుకునే అంశాల పైన వ్యాసరచన పోటీలను నిర్వహించారు వారిలో అత్యంత ప్రతిభ కనబరచిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోసిల్ కంపెనీ అడ్వైజర్స్ రామినేని బెనర్జీ బాబు, ఎడ్లపాటి భాను ప్రసాద్ కంపెనీ మేనేజర్ షేక్ జానీ భాష, పలువురు వివిధ విభాగాల ఇంజనీర్స్ సూపర్వైజర్స్ వర్కర్స్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఆలపాటి రాజాను సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రామకృష్ణ

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్** ఇటీవల జరిగిన గుంటూరు,కృష్ణ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్" ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గుంటూరు ఎమ్మెల్సీ ఆలపాటి కార్యాలయంలో టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జెల్ది విజయ్ పాల్,ప్రధాన కార్యదర్శి పార్ధసారథి ఆలపాటి రాజాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దుస్సాలు వాతో సన్మానించి సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో భానుమూర్తి, వీరాస్వామి ,వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



## సిమెంట్ రోడ్లు పనులకు శంకుస్థాపన



నూజెండ్ల, మేజర్ న్యూస్:– కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధిలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పని చేస్తున్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు నియో జకవర్గంలో అభివృద్ధిలో భాగంగా మండలంలోనితలార్లపల్లి గ్రామం నందు సైడ్ డ్రైనేజీస్‌కి సిసి రోడ్లునిధులు మంజూరు చేశారు వారికి ధన్య వాదాలు తెలుపుతూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీసాల మురళి యాదవ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఒంటేరు కొండలు మాదాల ఎలమంద, తాడిపత్రి బ్రహ్మారెడ్డి, కిష్టం నాగమల్లేశ్వరరావు, మోతడక వీరాచారి, మీసాల పెద్దిరాజు, రావులపల్లి శీను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దేవుడు సొమ్ముకు లూటీ



శావల్యాపురం, మేజర్ న్యూస్:– ఆదివారం రాత్రి సమయంలో శావల్యా పురం మండలం ,బొందిలపాలెం గ్రామమోలోని అడవి పెరం టలమ్మ తల్లి దేవాలయం నందు గుర్తు తెలియని వ్యక్తులు గుడి తాళాలు పగలకొట్టి లోనికి వెళ్ళి గుడిలోని రెండు హుండీలను పగల కొట్టి సుమారు 20 వేలరూపాయలు చిల్లర డబ్బులు దొంగలించడం జరిగింది. శావల్యా పురం ఎస్ఐ గుడిని సందర్శించి మరియు నేరస్తులను గుర్తించు టకు అక్కడ 8 సిసి కెమెరాల గుడిలో అమర్చబడి వున్నవి. సంబందిం చిన డివిఆర్ బాక్స్ ను కూడా గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది.

## జాబ్ క్యాలెండర్ పేరుతో వంచన చేసిన జగన్మోహన్ రెడ్డి

**ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్‌లి**



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : 2019 ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతను నమ్మించి దారుణంగా మోసం చేసింది మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున "యువతపోరు " అనే పేరుతో మరలా యువతను మోసం చేయడానికి రోడ్డు ఎక్కటం సిగ్గుమాలిన చర్య అని హెచ్చరించారు. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులతో పాటు, విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన ,అమ్మఒడి పేర్లతో ప్రజలను మభ్యపెట్టి,మోసం చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అనంతరం కొన్ని కోట్ల బడ్జెట్ ను విడుదల చేయకపోవడం వలన చాలామంది ఆ ఫీజులు చెల్లించలేని విద్యార్థులు కోకొల్లలు అని , చివరకు కాలేజీల యాజమాన్యాల పరిధిలోనే సర్టిఫికెట్లు ఉండటం ప్రతి ప్రైవేట్ కాలేజీలలో మీరు ఎంక్వయిరీ చేస్తే తెలుస్తుందని చెప్పారు. అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డితో పాటు తమ వైసిపి నాయకుల అక్రమ సంపాదన కొరకు యువతను ఉపయోగించి లిక్కర్, గంజాయి, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాల క్రయవిక్రయాలతో చేపించి కోట్ల రూపాయల సంపాదించారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి ప్రధానంగా వనరుగా ఉండవలసిన యువతను పక్కదారి మళ్ళించి ఆ విద్యార్థుల తల్లిదండ్రుల కడుపుకోతకు కారణం జగన్మోహన్ రెడ్డి కదా అని చెప్పారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా ప్రైవేటు ,ప్రభుత్వ ఉద్యోగాల కొరకు అన్వేషిస్తున్నారని గుర్తు చేశారు. త్వరలో సుమారు 17000 టీచర్ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు . ఇప్పటికే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే చాలా మంది యువతకు రాష్ట్ర ,దేశం విదేశాలలో ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు.

## మహిళలు అభివృద్ధి చెందితేనే.. సమాజం అభివృద్ధి చెందుతుంది




పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : మహిళలు అభివృద్ధి చెందితేనే.. సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని మహిళ కుటుంబ అభివృద్ధితో సమాజాభివృద్ధి నాకేమవుతుందని, మహిళా అంటే అమల కాదు సబల అని తల్లిగా, చెల్లిగా, మాతృమూర్తిగా అన్ని విభాగాల్లోనూ తనదైన పాతను పోషిస్తూ సమర్థవంతమైన మహిళా లోకం వర్ధిల్లుతుందని ఆసరా చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా" కె జాషువా డానియల్ మహిళల సేవలను కొనియాడారు. పిడుగురాళ్ల పట్నంలోని జానపాడు రోడ్డు లో తిరుమల ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వేటు న్యూ లైఫ్ ఆసరా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వేటు న్యూ లైఫ్ ఆసరా చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ కె జాషువా డానియల్ మహిళా టీచర్స్ ను, మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. కళాశాల పూర్వ విద్యార్థులు ఆయా రంగాల్లో వారు సాధించిన విజయాలను కొనియాడుతూ కటిక పేదరిక కుటుంబం నుంచి ఎంబీబీఎస్ వరకు ప్రయాణం సాగించిన డాక్టర్ సైదాబీ ని ఘనంగా సత్కరించారు. వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టు హోం ప్లేస్ ఫౌండేషన్ అధినేత కొమ్ము రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా బాలలకు, బాలికలకు స్టేషనరీ అందజే శారు. కళాశాల పూర్వ విద్యార్థులు, డాక్టర్ షేక్ సైదాబీ, ఆక్స్ఫర్డ్ కాలేజీ జువాలజీ సార్ పీటర్ పాల్ ఉపాధ్యాయిని పుష్ప , వ్యాపార ఎత్తలు మౌనిక, శివశంకర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ , ఇన్చార్జి మేడం, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. వే టు న్యూ లైఫ్ ఆసరా చారిటబుల్ ట్రస్ట్ వారిచే కొండమోడులో వే టు న్యూ లైఫ్ ఆశ్ర అనాధ బాలల %ు% వృద్ధ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న తాళ్లూరి శౌర్య శ్రీ, తాళ్లూరి మల్లయ్య, భారతి, నరేష్ చేస్తున్న సేవలను కొనియాడుతూ డాక్టర్ కె జాషువా డానియల్ సేవ నేర్పిని పలువురు వార్తలు కొని ఆడటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కె జాషువా డానియల్ మాట్లాడుతూ అనాధ బాలలు, వీధి బాలలు కుటుంబం తిరస్కరించబడుతున్న బాలలు, మతిస్థిమితం లేని వారిని, మానసిక వికలాంగులను, పక్షవాతం చేత బాధపడుతున్న వారిని,, ఆశ్రమంలో చేర్పిస్తే తమ హక్కును నేర్చుకొని అందరికీ తల్లి ప్రేమను, తండ్రి ప్రేమను, వితల ప్రేమను చూపుతామని ఎవరైనా ఇబ్బందులతో బాధపడితే ఫోన్ నెంబర్ 9701721105 కు కాల్ చేయవలసినదిగా తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు




పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్: ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 106 ఫిర్యాదులు అందాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. బెల్లంకొండ మండలం గంగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఆసుల జగన్ అను అతనికి 3 1/2 సంవత్సరాల క్రితం విజయ వాడ నందు కడప జిల్లాకు చెందిన జబ్బిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అను అతను పరిచయమైనట్లు, జబ్బిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అను అతను సెక్రెటేరియట్ నందు ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పగా ఫిర్యాదు అయిన ఆసుల జగన్ తన అన్న కొడుకు అయిన ఆసుల నాగరాజు అను అతను చదువుకుని ఖాళీగా ఉన్నట్లు, ఏదైనా ఉద్యోగం ఇప్పించమని అడగగా ప్రభాకర్ రెడ్డి ఉద్యోగం ఇప్పించాలంటే ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు అవు తుందని చెప్పగా ఫిర్యాదు అయిన జగన్ 16.07.2021 వ తేదీన సత్తెనపల్లి యాక్సిస్ బ్యాంకు నుండి 2,50,000/- రూపాయలు ప్రభాకర్ రెడ్డి కి ట్రాన్స్ఫర్ చేసినట్లు, ఆ తరువాత ప్రభాకర్ రెడ్డి ని ఎన్నిసార్లు ఉద్యోగం గురించి అడగగా అదిగో ఇదిగో అని ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఈరోజు ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. నరసరావుపేట ఎల్ టి నగర్ నందు నివాసం ఉంటున్న కాటుమాల సంగీతరావు అను అతను చిలకలూరిపేట రోడ్డు ఓవర్ బ్రిడ్జి పక్కన గల లూథరన్ హై స్కూల్ మెయిన్ గేటు పక్కన స్థలమును కొనుగోలు చేసినట్లు, ఆ సమయంలో విక్రయించిన లూథరన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 14 మంది సంతకాలు చేసి పాస్టర్ గారు స్టాంపు వేసి సంతకం చేసి సదరు స్థలమును ఫిర్యాదుకు స్వాధీన పరిచినట్లు, అయితే నాకు విక్రయించిన స్థలమునందు కొండమూడి ప్రీతి కుమార్,రత్నకుమార్ అనువారు అక్రమంగా గోడలు కడుతుండగా ది.06.03.2025 వ తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో ఈ స్థలం వద్దకు వెళ్లగా ఫిర్యాదుని పెట్టి కొట్టినట్లు మరియు ఒరిజినల్ డాక్యుమెంట్ వారికే అప్పగించమని బెదిరిస్తున్న ఒదుకుగాను తమ న్యాయం కొరకు శ్రీ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

## కష్ట కాలంలో పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు న్యాయం జరిగేనా !

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు టీడీపీ కార్యకర్తలకు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు అడగటంలో తప్పేంటి?**

**టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** అధికారంలో లేనప్పుడు, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తల కోసం అధికారంలోకి వచ్చాక వారికి ప్రభుత్వ సంస్థల్లో కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలలో అవకాశం కల్పించటం సర్వసాధార ణం. ఇది అన్ని పార్టీలు అధికారంలోకి వచ్చాక చేసేదే. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇలాగే చేశారు, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా ఇలాగే చేశారు. అలా కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన పార్టీలు న్యాయం చేస్తేనే వారు పార్టీ కోసం తమ జీవితాంతం కష్టపడతారు. అలా పట్టించు కోని పక్షంలో కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడి తన్నులు తిని, కేసులు పెట్టించుకున్న కార్యకర్తలు పార్టీలకు దూరమైపోతారు. అటువంటి కార్యకం ్తలను దూరం చేసుకుంటే పార్టీల మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. అటువంటిది ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం కార్యకర్త లకు అన్యాయం జరుగుతుందా! అంటే అవుననే అంటున్నారు పార్టీ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయక కష్టపడ్డ కార్యకర్తలు. అలా కార్యకర్తల కోసం ప్రయత్నం చేస్తున్న నాయకులను అధికారులు పట్టించుకోకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారినే కొనసాగిస్తూ ఆ పార్టీ కార్యకర్తలను ఇంకా కొనసాగిస్తూ వారికి అండదండగా ఉంటున్నారు. మొన్న ఫైబర్ నెట్ చైర్మన్ జీవి రెడ్డి రాజీనామా కూడా ఈకోవలోనే జరిగింది. ఫైబర్ నెట్ పరిధిలో సుమారు 500 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా చలామణి అవుతూ నెల నెలా ఏ పని చేయకుండా జీతాలు తీసుకెళ్తున్నారని ఆరోపించి, వారిని తొలగిం చవల సిందిగా పై అధికారులకు తెలియజేస్తే వారు స్పందించక తప్పని పరిస్థితులలో జీవి రెడ్డి రాజీనామా చేశారు. ఇదే వ్యవహారం అన్ని విభాగాల్లో జరుగుతున్నది. ప్రస్తుతం ఇలాంటి విషయమే మరొకటి పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు దృష్టికి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఎక్కువమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఇది రాష్ట్రం లో అందరికి తెలిసిన విషయమే. కానీ పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తనకోసం, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులకు ఎదురు నిలిచి పోలీసు కేసులను సైతం లెక్కచేయక పార్టీ కోసం తనకోసం అండగా నిలబడ్డ కార్యకర్తలకు ఆ అవుట్సోర్సింగ్ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని పై అధికారులకు లేఖ ద్వారా తెలియజేశారు. సర్వసాధారణమైన ఈ విషయం మీద రాష్ట్రవ్యాప్తంగా దుమారమే లేచింది. ఈ రోజు రాష్ట్రంలో కొంత మంది నాయకులు టీడీపీ కార్యకర్తలను ప్రక్కన పెట్టి వైసీపీ వారికి పనులు చేస్తున్నారని కానీ నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మాత్రం టీడీపీ కార్యకర్తల కోసం మాత్రమే నిరంతరం పని చేస్తున్నారని అన్నారు.



# తాగునీటి కష్టాలు తీర్చండి మహాప్రభో..!!

## బొల్లాపల్లి మండల వాసుల పైన పగబట్టిన ప్రకృతి, పాలకులు, అధికారులు

**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రేమిడిచర్ల గడ్డి గలుగుల గుమ్మనంపాడు ఇలాంటి ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఈ నీటి కష్టాలు పలు ప్రాంతాల్లో సహకరించని ప్రకృతి... కనికరించని పాలకులు... నిర్లక్ష్యానికి నిలువుటద్దం... ఏటేటా కన్నీటి యుద్ధం.... ఇది పల్నాడు జిల్లా లోని మారుమూల మండలమైన బొల్లాపల్లి మండలం దీనగాథ. స్వాతంత్రం సాధించి దశాబ్దాలు గడుస్తున్న గ్రామాలకు కనీసం తాగునీరు సౌకర్యం కల్పించలేని పాలకుల అసమర్థతకు, నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా బోల్లపల్లి మండలం నేటికీ సాక్ష్యంగా నిలుస్తుంది. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో నేతల హామీలన్నీ ఆచరణలో నీటి మూటలుగానే మిగులుతున్నాయి తప్ప అన్యం పుణ్యం తెలియని అమాయక బొల్లాపల్లి మండల గ్రామీణ ప్రాంత వాసుల కు మాత్రం నీటి కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వాలు మారిన, ప్రజా ప్రతినిధులు మారిన ఆ ప్రాంత ప్రజల నీటి కష్టాలు మాత్రం మారనేలేదు. ఎప్పటికప్పుడు హామీల ఎర వేసి ఓట్లు దండుకుంటున్న ప్రజాప్రతినిధులు ఎన్నికల అనంతరం గెలిచి గద్దినెక్కాక ఓడ మల్లన్న బోడి మల్లన్న సామెత గానే సాగదీస్తున్నారు తప్ప ఆచరణలో ప్రజల నీటి కష్టాలు తీర్చేటందుకు కనీస ప్రయత్నాలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. గ్రామాల చెంతనే సాగర్ కాలువలు నిండుకుండలా ప్రవహిస్తున్నప్పటికీ ఆయా గ్రామాలకు మాత్రం నీటి చుక్క కూడా అందని పరిస్థితి ఆ ప్రాంత వాసులది. పాలకులు మాడినప్పుడల్లా వరికపొడిసెల, వాటర్ గ్రిడ్డు, జలజీవన్ వంటి అందమైన పదాలతో ఆశలు కల్పించినప్పటికీ ఆచరణలో అడుగైన కదిలిన దాఖలాలు లేవు. దీంతో బొల్లాపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంత వాసుల కన్నీటి కష్టాలకు ముగింపు పలికే వారు లేక ప్రజలు తీవ్ర నైరాస్యానికి గురవుతున్నారు. మండలంలోని ముఖ్యంగా కండ్రిక ,గుట్లపల్లి, గంగుపల్లి, రేమిడిచర్ల ,రావులపురం, సోలాయపాలెం, గండిగనుమల ,గరికపాడు గుమ్మ నంపాడు, దోమల గుండం, అయ్యన్నపాలెం తదితర గ్రామాలలో నీటి కష్టాలు నిరంతరం వెంటాడుతున్నాయి. వేసవికాలం వస్తేనే తమకు ఆపద కాలం వచ్చినట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు సైతం ఎండిపోయి వెక్కిరిస్తుంటాయి .1000 అడుగుల లోతుకు తవ్వినప్పటికీ బోర్లకు నీటి చెమ్మ కానరాని పరిస్థితి దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తాగునీటికి ఏటేటా కటకటాలాల్సిందే . దీంతో ప్రజలు నివాస ప్రాంతాలు వీడి పొలాలలో ఉన్న బోరు బావుల ద్వారా నీరు తోడుకొని గొంతు తడుపుకోవడం జరుగుతుంది. అక్కడ కూడా ప్రతిరోజు రెండు డ్రమ్ముల కన్నా ఎక్కువగా రాని పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో బోరు బావుల నుండి ట్రాక్టర్ల ద్వారా గ్రామ నివాస ప్రాంతాలకు తరలించి అక్కడినుండి కొందరు నీటి వ్యాపారం చేస్తుండటంతో పేదలు కొనుగోలు చేయలేక ఇబ్బందులు గురవుతున్నారు. ప్రధానంగా సాగరు కాలువలు లేని గ్రామాల్లో ఈ విధమైన తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది దశాబ్దాల తరబడి ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ దీనిని నివారించేందుకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన పాలకులు కనీసం ప్రత్యామ్నాయ చర్యలకు కూడా ముందుకు రాకపోవడం సోచనీయం. మండలంలో అత్యధిక జనాభా కలిగిన గండిగనుమల గ్రామంలో 3000 జనాభాను కేవలం ఒక మినీ ట్యాంకర్ ద్వారా మాత్రమే నీటి సరఫరా జరుగుతుంది. ఇది చాలి చాలని పరిస్థితి .చాలా చోట్ల మోటార్లు సైతం కాలిపోయి రిపేర్లకు వచ్చాయి. గ్రామాలలో బోర్లు నీటి వనరులు లేకపోవడంతో ప్రజలు బిందెలు నెత్తిన పెట్టుకొని పొలం బాట పడుతున్నారు .పంట పొలాల్లోని బోరుబావులు నుండి ఒక బిందె నీటిని తెచ్చుకుంటూ రోజులు గడుపుకుంటున్నారు .కొందరికి అవి కూడా వచ్చే పరిస్థితి లేక నిరీక్షించాల్సి వస్తుంది .మరి కొంతమంది నీటి కోసం కూలి పనులను మానుకొని నీళ్ల కోసం నాన యాతన పడాల్సి వస్తుంది. మండలంలో మెజార్టీ గ్రామాలలో గిరిజనం ఎక్కువ ఉండటం ,నిరక్షరాస్యత, పేదరికం వంటివి ఒకవైపు వెంటాడుతున్న కారణంగా పాలకులు సైతం వీరి పట్ల మరింత నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంటారు .దశాబ్దాలుగా నీటి కష్టాలు ఎదురవుతున్న పాలకులు పట్టించుకోకపోవడంతో గ్రామీణ పేదలు తీవ్ర వేదనకు గురవుతున్నారు .వీటి శాశ్వత పరిష్కారానికి వాటర్ గ్రిడ్డు పథకం త్రాగునీటితో పాటు సాగునీటి సమస్యల పరిష్కారానికి వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం వంటి వి నేటికీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి .అదుగో పథకం అంటే ఇదిగో శంకుస్థాపన అన్నట్లు పాలకులు కాలం వెళ్ళదీస్తున్నారే తప్ప కనికరం చూపించటం లేదు. ఎన్నికల ముందు వరికి పూడిసెల ప్రాజెక్టు ప్రజలు ముంగిట వాలిపోయిందని హామీలు ఇచ్చిన నేతలు దాని అమలుకు ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఒక్క రూపాయి కూడా కేటాయింపు చేయించలేకపోయారు. ఇదీ పాలకుల అసమర్ధతకు నిర్లక్ష్యానికి తార్కాణ. పాలకులతో పాటే అధికారులు అన్న చందంగా వేసవిలో కనీస ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నతాధి కారులకు ఉత్తరాలు రాశాం ఆదేశాలు వస్తున్నాయి అంటూ కాలం వెలదీస్తుం టారు. ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి అమాయక ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడం ద్వారా ఇన్నాళ్లు చేసిన నిర్లక్ష్యపు పాపాలను కడిగేసుకోవాలని పలువురు కోరుతున్నారు




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

- పి. బాలు ( చిన కొండయ్య ) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
- జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి — సెల్ : 9959426987
- ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
- ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి — సెల్ : 9030880455
- జి.హిరన్మాయి(కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
- చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్ — సెల్ : 9963343327
- శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 8341408201
- వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 9701250872
- బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్ — సెల్ : 9866246951
- చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు — సెల్ : 9490544635
- యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 9393309149
- వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 99083 38200
- డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 9381968453
- వి.లూథర్ — నరసరావుపేట రిపోర్టర్ — సెల్ : 7799382078
- జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ — సెల్ : 9392231959
- బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ — సెల్ : 9949382676
- రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ — సెల్ : 9866782780
- ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ — సెల్ : 9948175840
- కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు — సెల్ : 7799881000
- డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ — సెల్ : 9110734898
- పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ — సెల్ : 9666474953
- ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ — సెల్ : 7989434737
- అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ — సెల్ : 9849134987
- బి.గురవయ్య — వినుకొండ క్రైం రిపోర్టర్ — సెల్ : 9908340426
- వి.లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ — సెల్ : 8500079075
- పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ — సెల్ : 8185815858
- టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ — సెల్ : 9912818723
- పి.మణికంఠ — మాచర్లటౌన్ రిపోర్టర్ — సెల్ : 7013169885
- ఎస్.డి.మహబూబ్ — మాచర్ల క్రైం రిపోర్టర్ — సెల్ : 9989124898
- ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ — సెల్ : 6303775169
- డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ — సెల్ : 8309237441
- రమేష్ — క్రోసూరు రిపోర్టర్ — సెల్ : 9493148828
- ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్ — సెల్ : 9440822538
- షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ — సెల్ : 98489 26300
- పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ — సెల్ : 8125125239
- నాగరాజు — మంగళగిరి టౌన్ రిపోర్టర్ — సెల్ : 9032258913
- రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ — సెల్ : 7075942600
- వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ — సెల్ : 80191 99991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.